

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 19 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	40.0	25.0
సూర్యాపేట	41.1	31.2
యాదాద్రిభువనగిరి	42.1	30.4

యాదాద్రీశున్ని దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జడ్జి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జడ్జ్ ఉజ్జల్ బుయాన్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహాస్వామి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఆయన స్వాగతం పలకగా,ఆశీర్వచనం అనంతరం దేవస్థానం ఈవో గీతారెడ్డి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ దూర్వాల భాస్కర్, ఏఈఓలు రామ్మోహన్,గజ్వేల్ రఘు, సూపరింటెండెంట్లు రాజన్‌బాబు,అర్చకులు పాల్గొన్నారు.





దళితబంధు యూనిట్ల మంజూరులో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

నియోజకవర్గంలోని గుడిబండ గ్రామంలోని దళిత బంధు లబ్దిదారులకు యూనిట్ల మంజూరులో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి డిమాండ్ చేశారు.ఇటీవల దళిత బంధులో జరిగిన అవినీతిపై ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తల సందర్భంగా గ్రామాన్ని కేవీపీఎస్ జిల్లా బృందం ఆదివారం సందర్శించి దళిత బంధు లబ్దిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం యూనిట్ల మంజూరులో అవకతవకలు భారీగా జరుగుతున్నయని అన్నారు. కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో ఇటీవల దళిత బంధు యూనిట్లు మంజూరు చేయగా ఒక్కొక్క లబ్దిదారుల నుంచి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు ఆ గ్రామానికి సంబంధించిన అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు బలవంతంగా వసూలు చేశారని తెలిపారు. డబ్బులు ఇవ్వలేని లబ్దిదారుల నుండి అగ్రిమెంట్లు రాయించుకొని యూనిట్ల మంజూరిలో బర్రెలు కొనుగోలు చేసిన వారి నుండి రెండు లక్షల రూపాయల కింద లబ్దిదారులతో పంచాయితీ పెట్టుకొని బర్లను కొనుగోలు చేసిన కేంద్రాల నుండే బలవంతంగా తీసుకుని వెళ్లారని అన్నారు.అధికార పార్టీ నాయకులు దళితుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. గ్రామానికి చెందిన మండల ప్రజా ప్రతినిధి తన యొక్క అనుచరులను దళారులుగా, ఏజెంట్లుగా పదిమంది లబ్దిదారులకు ఒకరు చొప్పున నియమించి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. ఈ గుడిబండ లబ్దిదారుల అవినీతి అక్రమాలలో స్థానిక శాసనసభ్యుడి పాత్ర కూడా ఉందని ఆయన అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి గారు ఆయా నియోజకవర్గాలలో దళిత బంధు లబ్దిదారుల నుండి అవినీతికి పాల్పడి డబ్బులు వసూలు చేశారని అలాంటి వారి జాబితా తన వద్ద ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ కోదాడలో ముఖ్యమంత్రి గారి మాటలను లెక్కచేయకుండా ఇక్కడున్నటువంటి అధికార పార్టీ నాయకులు ఈ విధంగా డబ్బులు వసూలు చేయడమేంటనీ ప్రశ్నించారు. వెంటనే ఈ అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి లబ్దిదారులు ఇచ్చినటువంటి డబ్బులను దళారుల నుండి వసూలు చేసి తిరిగి వారికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితులందరిని సమీకరించి జిల్లా కలెక్టరేటరేట్ ను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు సాయి, మరియన్న గ్రామ దళితులు పాల్గొన్నారు.

గులాబీ కంచుకోటగా మారుతున్న ఆలేరు నియోజకవర్గం

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన యువత, మహిళలు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వివిధ నాయకులు ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీ ఎత్తున ఆలేరు పట్టణానికి చెందిన దాదాపు 300 మంది వివిధ పార్టీల పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ కంచుకోటగా, ఆలేరు నియోజకవర్గం మారుతుందన్నారు.మూడోసారి ఆలేరు నియోజకవర్గంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు



చేపడుతున్నరని తెలియజేశారు.మరొకసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు.అనునిత్యం యువతకు అందుబాటులో ఉంటూ ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన అండగా నిలబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డమీది రవీందర్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, పాషికంటి శ్రీనివాస్, కూతాటి అంజన్, పత్తి వెంక టేష్, మోర్తాల రమణారెడ్డి,దయ్యాల సంపత్,పూల శ్రవణ్, పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ద్రోహులు

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గమ్యం, గమనం లేని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ద్రోహులని, తెలంగాణ ఉద్యమంలో భట్టి, ఉత్తమ్ పాత్ర లేదని తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్‌రెడ్డి నల్లగొండ జిల్లాలో చేపట్టిన పాదయాత్రలు వెలవెలబోతున్నాయని అన్నారు. శనివారం రాత్రి నల్లగొండలో నిర్వహించిన భట్టి సభకు కేవలం 150 మంది వచ్చారని, వారిలో వంద మంది కోలాటా, ఆయనతోపాటు వచ్చిన సభ్యులేనన్నారు. సభకు ప్రజల ఆధారణ కరువైందని, కాంగ్రెస్ చెప్పేవి పచ్చి అబద్ధాలన్నారు. కాంగ్రెస్‌లో సీట్ల కోసం కొట్లాటలు, పోటీపాదయాత్రలు తప్ప కాంగ్రెస్ వల్ల ఒరిగింది ఏమీ లేదన్నారు. స్థిమితం లేని నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని ఆయన అన్నారు. అధికారకాంక్షతోనే విమర్శలు చేస్తున్నారని చెప్పారు. నల్లగొండ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కోవిడ్‌తో గడిచిపోగా మిగిలిన ఏడు సంవత్సరాల కాలంలో 7 వేల కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. జడ్చర్ల నుండి కోదాడ వరకు జాతీయ రహదారి రోడ్డు పనులను మంజూరు చేయించానన్నారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, మిర్యాల గూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్ ఉన్నారు.

ఇంటి దస్తావేజులు పోయినవి

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన సింగపంగ విజయ లక్ష్మికి చెందిన ఇంటి డాక్యుమెంట్ ఇల్లు కాళీ చేసి వేరే ఇంట్లోకి సామాను సదురుతుండగా ఇంటి డాక్యుమెంట్ నెంబర్:3102/2002 గలది పోయినది. డాక్యుమెంట్ దొరికినవారు ఈ కింది అడ్రస్‌లో ఇవ్వగలరు. సింగపంగ విజయలక్ష్మి,నార్కట్‌పల్లి గ్రామం మరియు మండలం, నల్లగొండ జిల్లా. సెల్:9010606079

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

- ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ-కోదాదరూరల్

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలని ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్యఅన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక బస్సుయాత్రకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు వెలది పద్మావతి ఘనస్వాగతం పలికారు.మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రైస్‌మిల్లు వద్ద నుండి ర్యాలీగా బయల్దేరి గుడిసెవాసుల వద్దకు చేరుకున్నారు.అనంతరం ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న మక్క శ్రీను మతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక్క నిముషం మౌనం పాటించారు.పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బస్సుయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందటంతో పేద ప్రజలకు న్యాయం జరగాలని నేడు ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ప్రారంభమైందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు,



వత్తి సంఘాల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్యసీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా ప్రజాసంఘాల నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలదిపద్మావతి, ముత్యాలు, నర్సింహారావు, వెంకట్‌రెడ్డి, దుగ్గిబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా 'డబుల్' ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేయాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జాప్యం జరిగిన ఎంపికలో మాత్రం అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఇప్పటికైనా లబ్దిదారుల ఎంపిక విషయంలో, మూడు లక్షల రూపాయలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం వెంటనే గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక దుంపలు మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో తీరందాసు గోపిహాల్‌లో రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల పోరాట వేదిక వర్క్‌షాప్‌లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆర్భాటంగా తీసుకువచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం, డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణంలో జాప్యం జరిగిన నిర్మాణం పూర్తయిన తర్వాత అర్హుల ఎంపికలో అనేక అవకతవకలు జరిగాయన్నారు.గ్రామసభల ద్వారా ఎంపిక చేయకుండా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల ఎంపిక చేస్తున్నారని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో నిర్మాణాలు పూర్తి అయిన ఇప్పటికీ అర్హులకు కేటాయించక, కేటాయించిన ఇండ్లలో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికీ పలు మండలాల్లో నిర్మాణాలు కూడా ప్రారంభించని పరిస్థితి ఉందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత ఇప్పుడు ఇచ్చిన హామీని మర్చిపోయి లబ్దిదారుల కేటాయింపుల్లో అవకతవకలు జరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వం నిర్బంధం వెంటనే ఆపాలని అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని, ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థికసాయం



చేయాలన్నారు.పొందిన పేదలకు నిర్ణయించి భూమి అప్పగించాలని డిమాండ్ చేశారు.రానున్న రోజులలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో దఫాలుగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను, ఇండ్ల స్థలాలు కావాల్సిన వారి కోసం, స్థలం ఉండి రుణం కావాల్సిన వారిని, గతంలో భూములు పంపిణీ చేసిన వారిని సమీకరించి ఈనెల 26న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా , జులై 03న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ ధర్నాలో వేలాదిమంది పేదలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు జెలెల్ల పెంటయ్య, రాచకొండ రాములమ్మ, బొడ భాగ్య, ఎండి పాషా, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శులు సల్లూరికుమార్, సిర్పంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, దొడ్డి భిక్షపతి, బోయయాదయ్య, బొల్లెపల్లి కిషన్, మెడబోయిన శ్రీను, మామిడి స్వరూప పాల్గొన్నారు.

ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

- 20 న ముఖ్యకార్యకర్తల సమావేశం
- హాజరుకానున్న పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు
- నియోజకవర్గ స్థాయి జోనల్ కమిటీల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో అసెంబ్లీ ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజవర్గ స్థాయి జోనల్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో ఆరు నెలలు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయని తెలిపారు. రాజకీయ సమీకరణాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకుంటూ కార్యకర్తలు రాజకీయ చైతన్య కలిగి ఉండాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజాఉద్యమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధం కావాలని, గెలుపు కోసం సైనికులుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈనెల 20న సాగర్ రోడ్ లోని వైష్ణవి గ్రాండ్‌లో నియోజవర్గ స్థాయి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఈ సమావేశానికి పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రేమిడాల పరుశరాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్‌నాయక్, తిరుపతి రామ్మూర్తి, పిలుట్ల సైదులు, కందుకూరి రమేష్, రొంది శ్రీనివాస్, బాల సైదులు, అవుతా సైదులు, పాపానాయక్, నూకలవేణుధరెడ్డి, బాబునాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీటితో రోగాలకు చెక్

- 2014 కు ముందు నీటికుళాయిల వద్ద కొట్లాట
- జిల్లాలో 917 కోట్లతో ఇంటింటికి నీటి సరఫరా
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మిషన్ భగీరథ నీటితో ప్రాణాంతక వ్యాధులను కట్టడి చేయవచ్చని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా జరుగుతుందని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్రవతరణ దినోత్సవ దశాబ్దిఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక ఇమాంపేటలోని మిషన్ భగీరథ ప్లాంట్ ప్రాంగణంలో జరిగిన మంచి నీటి పండుగ సంబురాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట కు పాయాఖానా నీళ్ల తాపించిన ఘనత కాంగ్రెస్ పాలకులకు దక్కుతుందని ఎద్దేవాచేశారు. అటువంటి నేతలు కాలి యాత్రా,మోకాలి యాత్ర,అంటూ మరోమారు ప్రజల్ని మోసం చేయడానికి ఓ దండు బయలుదేరిందన్నారు.అటువంటి యాత్రలలో పాల్గొంటున్న నేతలు ఏ మొహం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన నిలదీశారు.2014 కు ముందు త్రాగు నీటి కోసం కుళ్ళాయిల వద్ద కొట్లాట,బిందెడు నీళ్ళకోసం తండ్లాట ,గుక్కెడు నీటి కోసం ముష్టి ఘాతుకాలు,పోలీస్ స్టేషన్ల పాలు, కేసులు కాంప్రమైజ్ లు అంటూ వీధులపాలైన సందర్భాలను ఆయన ఉటంకించారు. అటువంటి దౌర్భగ్య స్థితి నుండి బయటపడి సురక్షిత మైన నీటితో అభివృద్ధి, సంక్షేమంలో భాగస్వామ్యమైన ప్రజల్ని మోసం చేయడానికే ఆ యాత్రలు అంటూ ఆయన మండిపడ్డారు. జీవనదులు పారుతున్నా, వాటిపై తెలంగాణా కు హక్కులు ఉన్నా, సీమాంధ్ర నేతలకు దడుసుకుని గుక్కెడు నీళ్లతో గొంతులు తడపని నైజం నాటి కాంగ్రెస్ పాలకులదంటూ ఆయన విమర్శించారు. అటువంటి దుస్థితి నుండి బయట పడేసేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ 50 వేల కోట్లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా టైం బౌండ్ తో చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి తాగు నీరు సరఫరా చేస్తున్నామన్నారు.అటువంటి సరఫరాలో ఒకటైన ఇమాంపేట ట్రీట్ మెంట్ ప్లాంట్ లో జరుగుతున్న మంచినీటి పండుగలో భాగస్వామ్యం అయినా వారు అటువంటి వాగుడు



కు చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ నీటితోటే కాంగ్రెస్ పాలకులు పెంచి పోషించిన ఫ్లోరోసిస్ పాపన్నీ ముఖ్యమంత్రి కేసీఆర్ మటుమాయం చేశారన్నారు.ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 917 కోట్లతో ఇంటింటికి సురక్షితమైన త్రాగు నీరు సరఫరా చేస్తుండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.5102.39 వేల కోట్లతో 6 లక్షలా 94 వేలా24 ఇండ్లకు త్రాగు నీటి సరఫరా కొనసాగుతుందన్నారు.అటువంటి అద్భుతాలను మరచిపోయిన కాంగ్రెస్ పార్టీ రేపోమాపో ఎన్నికలు వస్తున్నాయని ఉప్పు అందంగానే తొమ్మిదేండ్లలో ఏమి చేశారంటూ విమర్శల దాడులకు పునుకుంటున్నారన్నారు.అలా నోరు తెరిచిన గొంతుకలకు సమాధానం మూతి మీద కొట్టేలా ఉండాలి అంటూ ఘాటుగా విమర్శించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మిషన్ భగీరథ అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఆ శాఖా సిబ్బంది బోర్ నీటితో పాటు కొన్న నీటితో సంభవించే దుష్పరిణామాలు వివరించడంతో పాటు మిషన్ భగీరథ నీటితో ప్రాణాంతక వ్యాధులకు ఎలా చెక్ పెట్టవచ్చనేది గురించి వివరించారు. కలెక్టర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్, జలసాధన ఉద్యమ నేత దుశ్చర్ల సత్యనారాయణ, మిషన్ భగీరథ అధికారి సురేష్,జిల్లా ప్రజా పరిషత్ అధికారి సురేష్,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అప్పన్నగూడెం డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద తీవ్ర ఉద్రిక్తత

- ఇండ్ల వద్దకు వెళ్లిన పేదలపై కారంతో దాడి

నవతెలంగాణ-మోతె

అర్హత లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు ఇచ్చారని ఖాళీ చేయించాలని నిరసన వ్యక్తం చేస్తున్న నిరసనకారులకు మధ్య ఇండ్లలో చేరిన వారి మధ్య తీవ్ర తీవ్ర ఉద్రిక్తత ఆదివారం చోటుచేసుకుంది.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరసనకారులపై రావిపహాడ్ ఎంపీటీసీ భర్త మధు,బీఆర్ఎస్ నాయకులు ఆందోళన దిగిన పేదలపై కారం కళ్ళల్లో చల్లి పిడుగులు గుద్దారు మహిళలు వృద్ధులను చూడకుండా విపరీతంగా కొట్టారు.పోలీసులు జోక్యం చేసుకొని వారిని సర్దుబాటు చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఆవరణలోనే వంటావార్పు చేసుకుని నిరసన వ్యక్తం చేశారు. వీరికి సీపీఐ(ఎం) నాయకులు వెలుగు మధు, చేగువేరా, కాంగ్రెస్ నాయకులు కోట సుధాకర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు సోమగాని జానకిరాములు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్ల సాధన కార్యదర్శి వీరమల్లు వెంకట్, సీపీఐ(ఎం) నాయకులు కె.రాములు, సోమగాని మల్లయ్య,శీలం సతీష్, కె.గోపయ్య, బాపనపల్లి నాగయ్య,కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు కోట మధుసూదన్‌రెడ్డి,గుణగంటిరమేశ్, ఎస్‌కె.రఫీఖాన్, సంద్రమధు, పొడపంగి ,అలివేలి దుర్గమ్మ,కల్లేపల్లి సుగుణమ్మ,పెరుమాళ్ల నాగమణి, రమణ, రజిత పాల్గొన్నారు.



నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నాయకులు బెల్లంకొండ నాగేశ్వరరావు అకాల మరణం పార్టీ, ప్రజాసంఘాలకు తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు.ఆదివారం కలకోవ గ్రామంలో నాగేశ్వరరావు సంతాప సభ నాయకులు అనంతు గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందడం బాధాకరమని చెప్పారు. నిరంతరం పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు.మృతుని కుటుంబానికి పార్టీ గ్రామశాఖ ఎల్లవేళలా అండగా వుంటుందన్నారు.అంతకుముందు ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, కుంభజడ వెంకట కోటమ్మ, శాఖ కార్యదర్శి సురభి వెంకటనారాయణ, ధర్మయ్య, లింగయ్య, శాంతి, రంగయ్య, వెంకన్న, కోటి పాల్గొన్నారు.

ఉజ్వల్ బియాన్‌ను కలిసిన బార్‌సోసియేషన్ అధ్యక్షులు రవీందర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్వల భూయాన్‌ను ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 3 వ మహాసభలు జరుగుతున్న సందర్భగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు తెలంగాణ చీఫ్ జస్టిస్ ని, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది రావుల రవీందర్ రెడ్డి, బొకే అందించి ఆలేరు కోర్టు బిల్డింగ్ త్వరగా ప్రారంభించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు గోట్టిపాముల బాబురావు, జూకంటి రవీందర్, మొగుళ్ళ రాజిరెడ్డి, గుడ్ల స్వామి, బోట్ల పరమేశ్వర గొట్టిపాముల సాయికృష్ణ, డప్పు వీరాస్వామి, బీమగాని హరిబాబు, చింతల సాయి బాబా పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 19 జూన్ 2023

ఆశాపై దాడి చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కీసర శారదపై అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నీటి పండుగ కార్యక్రమంలో పాల్గొని ఇంటికి వెళుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన కీసర సురేష్ అకారణంగా ఆమెను దుర్భాషలాడుతూ నోటిని మూసివేసి దాడి చేశాడని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఆశాలపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఆకతాయి దెబ్బలకు ఆశా కార్యకర్త అరవడం వల్ల చుట్టుపక్కల ఇంటివారు బయటకు రావడంతో దాడి చేసిన వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడని, ఈ సంఘటన జరిగిన వెంటనే గాయపడిన శారదను ఆమె భర్త, యూనియన్ ప్రతినిధులు హాస్పిటల్లో చేర్పించారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భట్టి విక్రమార్కను కలిసిన యూఎస్‌పీసీ నేతలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను యూఎస్ పీసీ నల్లగొండ జిల్లా స్టీరింగ్ కమిటీ నేతలు జిల్లా కేంద్రంలో ఆదివారం కలిసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జీ.నాగమణిలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ, ప్రాతినిధ్యం వహించాలని కోరినట్టు తెలిపారు. అంతేకాకుండా కేంద్రం తీసుకొచ్చిన ఎన్ఈపీ - 2020ని వ్యతిరేకించాలని, ఎన్సీఈఆర్టీ పుస్తకాల నుండి చరిత్ర, శాస్త్రీయ భావజాలాల సిలబస్ తొలగింపును వ్యతిరేకించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు పూర్తి చేయాలని సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్సీ నియమించాలని మొదలగు అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రత్నయ్య డీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఖుర్షీస్, వెంకులు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నలపరాజు వెంకన్న, ఆడిడి కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, జిల్లా నాయకులు కొమ్రరాజు సైదులు, జైపాల్, డీటీఎఫ్ నాయకులు ఏడుకొండలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాణిక్‌రావుఠాక్రేను కలిసిన కొండేటి

నవతెలంగాణ-నకిరేకల్



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి నల్లగొండ నియోజకవర్గం చందనపల్లికి వచ్చిన మాణిక్‌రావ్ ఠాక్రేను ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కలిసి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఆయన వెంట డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి కాలనీకి చెందిన గంజి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఎస్సీ కాలనీకి చెందిన వంటిపాక రాములు మృతి చెందగా దహన సంస్కారం నిమిత్తం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు చిట్టిప్రోలు యాదగిరి, గంజి మారయ్య, ఎండి.యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ ఉన్నారు.

కోమటిరెడ్డిపై ఫిర్యాదు

- చర్యలు తీసుకోలేదంటూ నిలదీత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్




కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తరచు సొంత పార్టీకి, నేతలకు ఇబ్బందులను కలిగించేలా వ్యవహరిస్తున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చెరకు సుధాకర్ ఆదివారం ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మానిక్ రావ్ థాక్రేకు మరోసారి ఫిర్యాదు చేశారు. నల్లగొండ జిల్లా చందన పల్లి వద్ద సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రకు థాకరే హాజరైన సందర్భంగా చెరుకు సుధాకర్ ఆయనతో భేటీ అయ్యి ఫిర్యాదు చేస్తూ లేకను అందించారు. ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉన్నత చదువుల్లో ప్రతిభను కనపరిచి, అగ్ర భాగాన ఉంటూ ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు పెండోట సోము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అద్దంకి తేజస్విని 9.8, దాసోజు గాయత్రి 9.7 విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో ప్రతిభను కనపరిచి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని కోరారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దేవాలయ పక్షాన శాలువతో సత్కారం, సన్మానం, నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, తెలంగాణ గిడ్డంగుల శాఖ రీజనల్ మేనేజర్ అద్దంకి కృష్ణమాచారి, దేవాలయ దేవాలయ చైర్మన్ సొల్లేటి బ్రహ్మాచారి, వైస్ చైర్మన్ గుంటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి చల్లేటి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గడుగోజు సత్యనారాయణ, దేవాలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతచారి, గడ్డం సత్తయ్య, ధర్మకర్తలు బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌతమి ప్రభంజనం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐఐటీ - జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని గౌతమి జూనియర్ కళాశాల ప్రభంజనాన్ని సృష్టించింది. కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. పీ. నవ్య 75, ఆర్. వినాయక్ 1013, డీ. రాంప్రసాద్ 1055, వీ. ఉమా మహేష్ 2,749, జీ. లవకుశరెడ్డి 3,197, ఎం.స్వాతి 5,932, ర్యాంకులు సాధించారు. ఇంటర్, ఎంసెట్, ఎన్ఐటీ, నీట్, పరీక్ష ఏదైనా గౌతమి విద్యాసంస్థనే నెంబర్ వన్‌గా నిలుస్తోంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు చల్లా వెంకటరమణారెడ్డి, కాసర్ల వెంకటరెడ్డి, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి, విద్యార్థులను అభినందించారు.

స్వయం ఉపాధి కోసం లాప్టాప్ అందజేత

నవతెలంగాణ-చండూర్

కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న గట్టుపలకు చెందిన యువతి శాంతికి హైదరాబాదుకు చెందిన వీటు హెల్ప్ యు సేవా సంస్థ ప్రతినిధులు విలువైన లాప్టాప్‌ను ఆదివారం గట్టుపల్‌లో అందజేశారు. కండరాల క్షీణత వ్యాధికి గురై చక్రాల కుర్చీకే పరిమితమైన కన్న కూతురు ఒక వైపు... వయోవృద్ధురాలైన తల్లి మరో వైపు... కరోనా కాటుకు భార్య బలి కావడంతో తల్లి కూతుళ్ళ ఆలనా, పాలనా తన భుజలాపైన మోస్తున్నాడు. నిరుపేద చేనేత కార్మికుడు సామల అంజయ్య కుటుంబాన్ని లాగడం భారంగ అనిపించి, తనకు ఎదైన ఆర్థిక సహాయం చేయమని అతను అభ్యర్థించడంతో "వీ-టు- హెల్ప్ యు" సేవా సంస్థ తరపున రూ. 10వేల ఆర్థిక సాయం, విద్యావంతురాలైన శాంతి చక్రాల కుర్చీలో కూర్చుని స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునేందుకు లాప్టాప్, నిత్యావసర సరుకులు ఇచ్చినట్టు వీటు హెల్ప్ యు ప్రతినిది జ్యోత్స్న దేవి తెలిపారు. భవిష్యత్తులోనూ శాంతికి తమ సంస్థ ద్వారా సహాయం అందిస్తామని ప్రకటించి ఆమెలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగ శాంతి, అంజయ్యలు ఆ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కృష్ణతులసి, కృష్ణప్రసాద్, లాస్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌దే

- సుభిక్షం, సురక్షితం కేసీఆర్ పాలనతోనే సాధ్యం
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అవంతిపురం మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద మంచినీళ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి మంచినీరు అందించాలని సంకల్పంతో 44 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ పథకం ప్రారంభంలో తాను కూడా నమ్మ లేదని కాని కేసీఆర్ పథకాన్ని పూర్తి చేసి ఇంటింటికి మంచినీరు అందించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని చెప్పారు. దేశంలోనే రాష్ట్రాన్ని పరిశుభ్రమైన మంచినీరు అందించే రాష్ట్రంగా నిలిపారన్నారు. అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు తాగునీరు అందిస్తున్నారన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీకి రోజుకు కోటి లీటర్ల నీటిని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈలు అన్వర్, సంపత్ కుమార్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు నాయకులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి

- మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శం
- ఎంపీ లింగయ్య, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ప్రజలకు మిషన్ భగీరథ పథకంలో బాగంగా నీటి శుద్ధి కేంద్రాల ద్వారా పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు అందించి, గ్రామీణ మహిళల కష్టాలు తీర్చిన అపరభగీరథుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, మిషన్ భగీరథ దేశానికే ఆదర్శమని రాజ్యసభ సభ్యులు, బడుగుల లింగయ్య యాదవ్, దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మంచి నీళ్ల పండుగ సందర్భంగా మండలంలోని కోదండపురం నీటి శుద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు స్వరాష్ట్రంలో కృష్ణా, గోదావరి జలాలను శుద్ధి చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి అందించి సీఎం కేసీఆర్ దేశానికే దిక్సూచి అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, మున్సిపల్ చైర్మెన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, పార్టీ నాయకులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌ను నిర్మూలించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నాంపల్లి : మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్‌ను నిర్మూలించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి మంచినీళ్ల పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని, అలాగే రైతులకు ఇచ్చే ఉచిత కరెంటు దేశంలో ఒక్క మన తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. ఒకప్పుడు మంచి


నాంపల్లి

నీటి కోసం బిందెలు ఎత్తుకొని కిలోమీటర్ల దూరం వెళ్లి మంచినీటిని తెచ్చుకునే వారని ఆ కష్టాలను మహిళలకు దూరం చేసిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సహకార సంఘం రాష్ట్ర చైర్మెన్ పల్లె రవి, నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా, జెడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి, చండూరు ఎంపీపీ పల్లె కల్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ చైర్మెన్ దంటు జగదశ్వర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, స్వాములవారి లింగోటం సర్పంచ్ అంగిరేకుల పాండు, నాంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగాల సుధాకర్ రెడ్డి,


కొండమల్లేపల్లి

ఎంపిటిసి బెక్కం రమేష్ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, మిషన్ భగీరథ డిఈ ఈ రవి, శ్రీనివాస్, ఏఈ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన మిషన్ భగీరథ మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొండమల్లేపల్లి, చిన్నఅడిచెర్లపల్లి, గుమ్మడవల్లి, పెండ్లిపాకల, చింతకుంట్ల, కోర్రోని తండా, గౌరికుంట తండా, దేవరోని తండా, జానిగాన్ తండా, కేశ్యా తండా, కొత్తబావి, గన్యా నాయక్ తండ, గుర్రపు తండా, కోల్ ముంతల్ పహాడ్ తదితర గ్రామాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల వద్దకు వెళ్లి నీటి బిందెలతో ఘనంగా మంచినీటి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు స్పెషలాఫీసర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : మండలంలోని గోడుమడక గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం


మర్రిగూడ

మంచినీటి పండగను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన జీపి కార్మికులు కన్నెబోయిన అనిల్ విద్యుత్ రంగంలో, కొరట సాయికుమార్ మంచినీటి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు వారిని సర్పంచ్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ బారు రామంజ వెంకటేశ్వర్లు అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేస్తూ, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు మండల అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు, నాయకులు వీరబోయిన మల్లికార్జున్, కొండలు,రామరాజు, కార్యదర్శి శాంతి, వార్డు నెంబర్ శ్రీదేవి, నాగరాజు,



చండూరు

రామయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, నిరంజన్, నాగరాజు, శివ, ధనంజి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మర్రిగూడ మండలంలోని మర్రిగూడ, లెంకలపల్లి గ్రామాలలో మంచినీళ్ల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచులు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేసే సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్‌యాదవ్, ఏపీఎం


తిరుమలగిరిసాగర్

సంకు హరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుపల్ మండలంలోని తెరట్టుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆది వారం ఘనంగా మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పండగ కార్యక్రమం వాటర్ ట్యాంక్ దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు వరకాల అశోకు, స్పెషల్ ఆఫీసర్ మదర్ హుస్సేన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శివ, బరిగల రవి, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ ఉషారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుంకుడుచెట్టుతండాలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- ఆరు నెలలుగా రాని పారిశుధ్య కార్మికులు
- దుర్వాసనతో అల్లాడుతున్న తూర్పుపూలగూడెం ప్రజలు

నవతెలంగాణ-పెద్దవూర



ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. దోమలు, ఈగలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నా అధికారులు నిద్రపోతున్నారు. బ్లీచింగ్, క్లోరినేషన్, చేయడంలేదు. పారిశుధ్యంపై దృష్టిసారించాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టడంలేదు. ఫలితంగా ఆ ప్రభావం ప్రజల ఆరోగ్యాలపై పడుతోంది. మండలంలోని కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని తూర్పు పూలగూడెంలో మురుగు కాలువలలో మట్టిని తొలగించక ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. గ్రామ పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వక పోవడంతో మురుగు కాల్వలో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు ఇండ్లలో ఉండలేకపోతున్నారు. మురుగు కాల్వలో పేరుకుపోయిన మురుగు కారణంగా దోమలు విజృంభించి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపించారు. మురుగు కాల్వలో నెలల తరబడి పేరుకున్న మురుగును తొలగించే వారు కరువవడంతో నివాస గృహాల నడుమ అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తోంది. మురుగు కాల్వల్లో బ్లీచింగ్, చల్లేందుకు కనీస చర్యలు తీసుకోవాల్సిన గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. సర్పంచ్ చెక్ పవర్ రద్దు కావడంతో గ్రామాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దషాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే వున్నదే తప్ప పనులు జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అంతేగాక గ్రామసభసలు నిర్వహించకపోవడంతో సమస్యలు గాలికొదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనా చర్యలు చేపట్టి రోగాల బారిన పడకుండా ప్రజారోగ్యాన్ని పరి రక్షించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి


మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల విభజన చేసి నూతన మండలలు ఏర్పాటు చేశారన్నారు. మండలాలకు ఎంఈఓ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. విద్యారంగం సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని తెలిపారు. నల్లగొండ జిల్లాలో 31మంది ఎంఈఓలకుగాను ప్రస్తుతం జిల్లాలో కేవలం 9మంది ఎంఈఓ లు మాత్రమే ఉన్నారన్నారు. ఒక్కోక్క ఎంఈఓ మూడు నుంచి నాలుగు మండలాల్లో ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. దీని వలన విద్యారంగం సమస్యలు పరిష్కారించడంలో సరైన సమయం సరిపోవడం లేదని అన్నారు. రెగ్యులర్ ఎంఈఓలను నియమించకపోవడంతో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణం విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలన్నారు.. రెగ్యులర్ ఎంఈఓలతోనే దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను, రెగ్యులర్ ఎంఈఓల



పెద్దవూర

పోస్టులు భర్తీ చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు వదుద్, జగన్, శివ, ముని, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : రెగ్యులర్ ఎంఈఓను నియమించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. ఆదివారం పెద్దవూర మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, చందు, పవన్, శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- హమాలీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆర్టీసీ పోర్టర్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ డిపో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నల్లగొండ ఆర్టీసీ డిపోలో 24 మంది పని చేస్తున్నారని, వారికి డిపోలో విశ్రాంతి గది కేటాయించాలని, లైసెన్సులను మూడు నెలలకు ఒకసారి రెన్యువల్ కాకుండా గతంలో మాదిరిగా సంవత్సరానికి ఒకసారి రెన్యువల్ చేసే విధానం కొనసాగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం, 50 సంవత్సరాలకు 6 వేల పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ స్టోర్, సివిల్ సప్లై, ఎస్‌డబ్ల్యూసీ, సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐ, బేవరేజ్, వ్యవసాయ మార్కెట్ యార్డులలో పనిచేసే హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక...

ఆర్టీసీ నల్గొండ డిపో పోర్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దండెంపల్లి సత్తయ్య, అధ్యక్షులుగా కట్టా శంకరయ్య, ఉపాధ్యక్షులు కట్టా మల్లేష్, ప్రధాన కార్యదర్శి నీల నరసింహ, సహాయ కార్యదర్శి లోయపల్లి గురుమూర్తి, కోశాధికారి కొంక అంజయ్య, ప్రచార కార్యదర్శి మెరుగు యాదయ్యలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ రీజినల్ అధ్యక్షుడు కందుల నరసింహ, ఆర్టీసీ పోర్టస్ హమాలి యూనియన్ నాయకులు అశోక్, మల్లయ్య, నరసింహ, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతున్నదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని 18 వ వార్డు వడ్డెర కాలానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు కమ్యూనిటీ హాల్, శ్మశాన వాటిక ప్రహరీ గోడ, స్నానపు గదులు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో గోగుల సుదర్శన్, గోగుల ఎల్లమ్మ, రూపాని సైదమ్మ, ఆలకుంట్ల వెంకన్న, ధనమ్మ, సంతోష, వరికుప్పల చంద్రయ్య, రూపాన్ని ఇద్దయ్య, ఆలకుంట్ల నర్సింహా, రమేష్, అనిల్, గండికోట రాములు, ఆలకుంట్ల యాదమ్మ, గురువయ్య, ఓర్సు ఎల్లయ్య, లక్ష్మి, గండికోట నాగమణి, ఆలకుంట్ల సత్తమ్మ, వరికుప్పల రేణుక, ఆలకుంట్ల ఇస్తారి, ముత్తయ్య, ఆలకుంట్ల వెంకటేష్ ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సూర్యాపేట
సోమవారం 19 జూన్ 2023



ఐఐటీ అడ్వాన్స్డ్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

నవతెలంగాణ-కోదాడరూరల్





ఐఐటీ అడ్వాన్స్ ఫలితాలలో రేస్ కళాశాల ప్రభంజనం సృష్టించిందని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐఐటీ ఇంజనీరింగ్ కళాశాలల ప్రవేశాల కోసం జరిగిన అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలు ఆదివారం గౌహతి ఐఐటీ విడుదల చేసింది. ఈఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన ఉస్తెల సుభేష్‌రెడ్డి 2,067 వ ర్యాంక్ , కే .మహాలక్ష్మి3,009 వ ర్యాంక్, ఎండి. సానియా తబ్సం 4,411 వ ర్యాంక్, ఎం.నంద గోపాల్ 5,730, యూ. అక్షర సమైక్య 5,746, వై వినయ్ 7,270 వ ర్యాంక్, వివిధ కేటగిరీలలో సాధించారని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంసెట్, మెయిన్స్, నీట్ ఫలితాలలో అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా నేడు జాతీయ స్థాయిలో ఐఐటీ ప్రవేశాల కోసం జరిగిన అడ్వాన్సుడ్ ఫలితాలలో కూడా అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ర్యాంకుల సాధనలో కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను ప్రత్యేకంగా అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.



పీవైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

పీవైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు కామల్ల అనంతరామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పీవైఎల్ జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు కామల్ల అనంతరామయ్య పాల్గొని మాట్లాడారు. ఈనెల 24వ తేదీన సూర్యాపేట పట్టణంలో పివైఎల్ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సూర్యాపేటలో జరిగే జిల్లా మహాసభను యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నాయకులు మద్దెల వెంకన్న, మద్దెల రజని, కామల్ల వెంకన్న, రవి, వెకటేష్, కోటేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక సంక్షేమ బీమా పథకాలపై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలోని కార్మిక సంక్షేమ భీమా పథకాలు,మరే రాష్ట్రంలో లేవని బీఆర్ఎస్‌కేవీ తుంగతుర్తి నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు.ఆదివారం తుంగతుర్తి మండలంలోని సంగెం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ -బీమా పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు తుంగతుర్తి నియోజకవర్గ యావత్తు కార్మిక రంగాన్ని చైతన్య పరుస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.అదేవిధంగా గ్రామంలోని భవన నిర్మాణ కార్మికులు,ఆటో డ్రైవర్స్,ట్రాక్టర్ డ్రైవర్స్, హమాలీలు, వివిధ సొసైటీ రంగ కార్మికులు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ భీమా పథకాలను వినియోగించు కోవాలని అన్నారు.ఎమ్మెల్యే తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుల కోసం 500 ల లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్స్ తన సొంత ఖర్చులతో అందజేశారన్నారు.ఈగ్రామానికి చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కూలీలకు 50 మందికి అతిత్వరలో ఎమ్మెల్యే సహకారంతో ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏశమల్ల సుశీల సామెల్, నాయకులు మల్యాల రాములు, రవికుమార్,సుజన్, బొంకూరి శ్రీను, భవన నిర్మాణ యూనియన్ అధ్యక్షుడు ఏషెమల్ల సుధాకర్, శ్రీను భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



కంఠమహేశ్వర స్వామి కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని గుండెపురి గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కల్యాణమహోత్సవంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజల వల్ల గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి అధ్యక్షులు బంగారు రాజు, నరేష్, యాదగిరి, సోమయ్య, గౌడసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ లోన్‌లకు గీత కార్మికులందరూ దరఖాస్తు చేసుకోవాలి



పెన్‌పహాడ్:రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తుదారులకు కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయలు వర్తింపు చేస్తుందని దానికి గీత కార్మికులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు గడువు ఈ నెల 20వ తేదీ వరకు ఉందని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ కావాలని, కుల, ఆదాయ పత్రాలకు తహసిల్దార్ కార్యాలయంలో జాప్యం జరుగుతున్నందున మరో 15 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.

కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవం

గరిడేపల్లి :మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ సురమాంబిక సమేత కంఠమేశ్వర స్వామి సప్తమ వార్షికోత్సవం కార్యక్రమం మూడు రోజులుగా కనుల పండగగా జరిగింది. ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మామిడి తోరణాలు గుడి ప్రాంగణంలో గౌడులు అలంకరించారు. గౌడుల కులదైవమైన సురమాంబిక సమేత కంఠమహేశ్వర స్వామివార్లకు సుప్రభాత సేవ గణపతి పూజ పుణ్యా వచనం మహిళలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేశారు. శనివారం రాత్రి ఆలయ పూజారి శ్రీ రాయపోలు భద్రయ్య శర్మ శ్రీరామయ శర్మ దేవ మంగళ శర్మ ఆధ్వర్యంలో సురమాంబిక సమేత కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి గుడి చైర్మన్ చనగాని వీరయ్యగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడు గుండు వెంకటప్పయ్య, చిన్న గౌడు తుమ్మల గురవయ్య, సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం కమిటీ సభ్యులకు, గుడి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులుకు ఆయన ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

గుడిబండలో అవినీతిమయంగా దళితబంధు పథకం



- లబ్ధిదారుల నుండి రెండు నుండి మూడు లక్షల వరకు వసూళ్లు
- గేదెలు సైతం లాకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు
- చంపేస్తాం కేసులు పెడతామని బెదిరింపులు
- బీఆర్ఎస్ పార్టీ తొత్తుల్లా మారిన అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన దళిత బంధు పథకం బీఆర్ఎస్ పార్టీ నాయకుల బెదిరింపులతో చేతివాటంతో అవినీతిమయంగా మారింది. దీంతో గుడిబండ గ్రామంలో దళితబంధు పథకం అవినీతితో ఎమ్మెల్యేకు పెద్ద గుదిబండలా మారింది. గ్రామంలో సుమారు 100 మది లబ్ధిదారులకు దళిత బంధు పథకానికి ఎంపిక చేశారు. ఒక్కొక్క లబ్ధిదారుడుకు వచ్చే లబ్ధిని నలుగురికి పంచే విధంగా ముందుగానే మాట్లాడారు. ఒక్కొక్క లబ్ధిదారుడు నుండి రెండు నుండి మూడు లక్షల వరకు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హుకుం జరి చేసినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన ఎంపీపీ పేరు వినిపించడం సంచలనంగా మారింది. కొన్ని యూనిట్లకు సంబంధించి అగ్రిమెంట్లు చేసుకోవడం, గేదెలను బలవంతంగా తోలుకపోవడంతో ఈ విషయం బయటికి పొక్కడంతో నియోజకవర్గంలో పెద్ద దుమారం లేచింది. దీంతో సుమారు రెండు కోట్ల నుండి ఐదు కోట్ల వరకు అవినీతి జరిగిందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో లబ్ధిదారులకు తిరిగి డబ్బులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో గుడిబండ గ్రామ లబ్ధిదారులు మా డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ సదరు అక్రమార్కుల దగ్గరకు వెళ్లి అడిగితే లబ్ధిదారులపై సదరు నేతలు ఇంకోసారి డబ్బులు ఇవ్వాలని అడిగితే చంపేస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో లబ్ధిదారులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. అక్కడ నేతలు భయపెట్టడంతో ఏమి చేయాలో పాలు పోక విషయాన్ని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయినా అధికారులు మాత్రం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. దళిత బంధులో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అఖిలపక్షం నాయకులు సైతం ఆరోపణలు చేస్తున్నారు. బాధితులే స్వయంగా వచ్చి చెబుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు మొత్తం బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రత్యేక అధికారులతో ఎంక్వయిరీ వేయలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



క్రిమినల్ కేసులు పెడతానని బెదిరిస్తున్నారు
సిద్దు (లబ్ధిదారుడు)

దళిత బందులో అనేక అక్రమాలు జరిగాయి. కనీసం పశువుల దాన కోసం పడ్డ పైసలన్న ఇవ్వమన్న ఇవ్వలేదు. దళిత బంధు తీసుకొని అప్పుల పాలవుతు న్నాము. రైతుబంధు వస్తదేమోనని ముందుగా అప్పులు చేసి నాలుగు ఐదు రూపాయల వడ్డీతో పైసలు తీసుకువచ్చి నాయకులకు కట్టబెడుతున్నాము. కాగా వచ్చిన సొమ్మును నలుగురికి పంచడంతో లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారు. ఎంత మందికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఎంపీపీ అనుచరులు చంపుతామంటూ బెదిరిస్తున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాం.

లిఖితపూర్వకంగా ఫిర్యాదులు ఏమీ అందలేదు
విజయశ్రీ ఎంపీడీవో

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన దళిత బంధు పథకంలో సామాజిక మాధ్యమాలలో ఆరోపణలు వస్తున్నాయి. కానీ లబ్ధిదారులు ఎవరు ఇంత వరకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయలేదు. దీంతో మేము ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నాం.

స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



నవతెలంగాణ-చివ్వెంల

మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన జలాలు 100 శాతం దేశంలోనే అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చందుపట్లలో ఆదివారం మంచినీళ్ల పండుగ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిందెడు నీటి కోసం మహిళలను కిలోమీటర్ల దూరం నడిచి తాగునీటి కోసం ఇబ్బంది పడేవారన్నారు.ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాక మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని కొనియాడారు.భవిష్యత్ తరాలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా సీఎం కేసీఆర్ సారథ్యంలో పక్క ప్రణాళికతో నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందివ్వాలనే లక్ష్యం నెరవేరిందని తెలిపారు.ప్యూరిఫైడ్ వాటర్ తాగడం ద్వారా అధిక రోగాలు, కీళ్ల నొప్పులు వస్తాయని ప్రభుత్వం ఉచితంగా అందించే మిషన్ భగీరథ నీటిని తాగాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్యూరిఫైడ్ వాటర్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, ఎంపీఓ గోపి, మిషన్ భగీరథ ఏఈ నవీన్‌రెడ్డి, ఉపసర్పంచ్ శివరాత్రి కృష్ణ, శిగ వీరస్వామి, శ్రీను, బాబీ, కలగాని వెంకన్న, ముద్దవెంకన్న, సురేందర్, వీబీకేలు, అంగన్వాడీ కార్యకర్తలు, మిషన్ భగీరథ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాగారం:స్వచ్ఛమైన మంచినీటిని ఇంటింటికి అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మండల ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది



ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న ప్రజల గురించి ఆలోచించి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా సురక్షితమైన నీరును అందిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు ఫ్లోరైడ్ బాధితుల గురించి ఎలాంటి ఆలోచన చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ మేధావి ఆలోచనతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిచేలా చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు చిప్పలపల్లి స్వప్న, కుంభం కరుణాకర్, కుంటపల్లి సుధాకర్, అంగన్‌వాడీ టీచర్స్, ఆ యాలు తదితరులు పాల్గొన్నారు.

నీటిగోసను తీర్చినోడా సల్లగుండాలె



- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

నీళ్లకోసం అరిగోసలు పడి అల్లాడిన నల్లగొండ కన్నీళ్లను తుడిచిన కార్యసాధకుడు కేసీఆరేనని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంచినీళ్లకోసం పడ్డగోసలు అన్నీ ఇన్నీ కావని 2014కు ముందు ఏ దినపత్రికను తీసి చూసినా తెలుస్తుందని చెప్పారు.ఒకనాడు సూర్యాపేటలో మంచినీళ్లంటే మూసీ మురికినీళ్ల మూట అని ఇప్పుడు ఎక్కడ చూసినా జలాల ఊటగా మారిందని అది నేడు తెలంగాణ అంతటా జలోత్సవంగా జరుగుతుందని తెలిపారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యలో సూర్యాపేటలో వీరాచారి డాబాలో ఆగిన జూలూరు అక్కడ మంచినీళ్లను తాగి ఆనాటి నీళ్లబాధను గుర్తు చేసుకున్నారు.ఇదే రోజు తెలంగాణ ప్రభుత్వం మంచినీళ్ల పండుగను జరుపుకుంటున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో నీళ్ళుతాగాలంటే పచ్చటి రంగులోని నీళ్ళే తాగక తప్పని పరిస్థితి ఉండేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు సూర్యాపేట లాంటి అతిపెద్ద పట్టణానికి మంచినీటిని సరఫరా చేయడానికి మూసీలో బావి తవ్వి అక్కడి నుంచి తీసుకువచ్చేవారని అన్నారు. అక్కడి నుండి వచ్చిన మంచినీళ్లను ఫిల్టరు బెడ్డుకు పంపి సరఫరా చేసేవారన్నారు.ఆ వచ్చిన నీళ్ళు కూడా పచ్చరంగులో ఉండేవి. మహానగర బస్తీ పాయిఖానా నీళ్ళు సూర్యాపేట బస్తీకి మంచినీళ్ళ కింద సప్లయి చేస్తున్నారని ఆనాటి జల ఉద్యమ నాయకుడు దుశ్చర్ల సత్యనారాయణ చేసిన ఆగ్రహ ప్రకటనను గుర్తు చేసుకున్నారు.ఇంత భయంకరమైన సమస్యకు రాష్ట్రం వచ్చాక మంత్రి జగదీశ్‌రెడ్డి వచ్చిన తర్వాతే సూర్యాపేట నీళ్ళ గోస తీరిందని తెలిపారు.మంత్రి చర్యలు చేపట్టక ముందు రెండు మూడు రోజులకొకసారి మంచినీళ్ళు సప్లయి చేసేవారన్నారు. మంచీనీళ్ళు లేక సూర్యాపేట ప్రజలు వలసపోయే స్థితి వచ్చిందని హృదయవిదారకమైన విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలియజేసి శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు రెండు టీఎంసీల నీటిని తెప్పించి మంచినీటి సమస్యను తీర్చిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డికే దక్కుతుందన్నారు.సాగర్ జలాలను దోసపాడు దగ్గర లిఫ్టు నుంచి అనాసి పురం చెరువుకు మళ్ళించి అక్కడి నుంచి మంచినీటి సప్లయి చేయడం జరిగిందన్నారు.ఫ్లోరోసిస్ రక్కసిని పారదోలడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండ జిల్లా చౌటుప్పల్ నుంచే మిషను భగీరథకు శ్రీకారం చుట్టారని చెప్పారు.అంతకు ముందు ఏలిన ఏలికలంతా ఈ ఫ్లోరోసిస్ సమస్యను పరిష్కరించలేకపోయారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మంచినీళ్ళు లేక ట్యాంకుల ద్వారా నీళ్ళను సప్లయ్ చేసే స్థితి ఉండేదని వివరించారు. మినరల్ వాటర్ల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి నెల సుమారు 15 కోట్ల రూపాయల మంచినీళ్ళు కొనుక్కునే దుస్థితి ఉండేదని చెప్పారు. ఈ కన్నీళ్ళ కథ మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అందుకోసం నడుం బిగించిన కర్తవ్యవధారి జగదీష్ చరిత్ర కూడా చరిత్రపుటల్లో చెక్కుచెదరకుండా ఉంటుందని వక్కాణించారు.

పేదలపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని అప్పన్నగూడెం గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూముల ఇండ్ల వద్ద పేదల పై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ అర్హత లేని వారు నివాసం ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీ చేయాలని గత కొంతకాలంగా వివిధ రూపాలలో ఆందోళన పోరాటం చేస్తున్నా, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.గత్యంతరం లేని పరిస్థితులలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నిరసనకారులపై కారం చల్లి మహిళలు, వృద్ధులని కూడా చూడకుండా దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అనుబంధ సంఘాలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జేఈఈలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాయిమహిత



నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన విద్యార్థిని సాయి మహిత ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఓబీసీ కేటగిరిలో 2,250 వా ర్యాంకును సాధించింది. వృత్తి రిత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్న తల్లిదండ్రులు పిన్నెల్లి గోపయ్య, భాగ్యలక్ష్మిలు తమ కూతురికి ర్యాంకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



ఘనంగా కిరాణా వెల్ఫేర్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకారోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీకి అధ్యక్షులుగా గుండా భాస్కర్, ఉపాధ్యక్షులుగా బుస్స శ్రీనివాస్, బుద్ధ రామకృష్ణ. ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల్ల ఉపేందర్, కోశాధికారిగా సోమ వరప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా బుక్క లక్ష్మయ్య, ఇమ్మడి సోమనర్సయ్య, పాలేపు చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా ఇమ్మడి శ్రీనివాస్, గుండ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా కందుకూరి రమేష్, నోముల మహేష్, తుమ్మరాజు, భూతాల శంకర్, గిలకత్తుల ఏక స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు ఆదివారం మండలకేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కిరాణా వెల్ఫేర్ మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, సామ అంజనేయులు, పాలపు చంద్రశేఖర్, సద్దే నవీన్, సోమనాగయ్య, సత్యనారాయణ, రాంబాబు, కందుకూరి లక్ష్మయ్య హాజరై నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీకి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేశారు.ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం అధ్యక్షులు గుండా భాస్కర్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ప్రేమాభిమానంతో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా అందరి సహాయ సహకారాలు అందిస్తే ఎటువంటి ఆటంకాలు జరగకుండా మన సంఘం విజయవంతంగా ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నియంత్రించండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఫీజుల దోపిడీని నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .చంద్రరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేట్ యాజమాన్యాలు విద్యార్థుల వద్ద అధిక ఫీజులు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తక్షణమే నోటీసు బోర్డులలో వారు తీసుకునే ఫీజు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అర్హత లేనటువంటి ఉపాధ్యాయులను నియమిస్తూ అసౌకర్యాల నడుమ కొనసాగుతున్న పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఈనెల 24న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రగతి నివేదన సభకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారని, సభకు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, చిల్లర చంద్రమౌళి, పొదిల రమేష్, ఈదుల కిరణ్ , యానాలా నరసింహారెడ్డి, గోడిశాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఐఐటీ ఫలితాల్లో రాకేష్‌రెడ్డికి ఆల్ ఇండియా 14 వ ర్యాంక్

కోదాడరూరల్:ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి ఆలిండియాలో తమ పాఠశాల విద్యార్థి అత్యుత్తమ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువా పూల బొకేతో విద్యార్థి రాకేష్‌రెడ్డిని ఘనంగా ఆదివారం సన్మానించారు. ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ఎం పాఠశాల పూర్వ విద్యార్థి చెన్ను రాకేష్ రెడ్డికి ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా 14వ ర్యాంకు సాధించగా ఓపెన్ క్యాటగిరిలో 225వ ర్యాంకు సాధించాడు. రాకేష్ రెడ్డి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కోదాడ ఎస్ఆర్ఎం పాఠశాలలో ఐఐటి ఫౌండేషన్‌లో చదివినారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థి మంచి ర్యాంకు సాధించడంతో ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐఐటీ ప్రవేశ పరీక్షలో పేట విద్యార్థి ప్రతిభ



సూర్యాపేట:జేఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో సూర్యాపేటకు చెందిన దేషగాని చెన్న కేశవగౌడ్ ఓబీసీ కేటగిరీలో ఆలిండియా 396వ ర్యాంకు సాధించి పేటకు జాతీయ స్థాయిలో పేరు తెచ్చాడు.ఈ సందర్భంగా చెన్న కేశవను మేనమామ, ప్రముఖ కవి, గాయకుడు , నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ కొంపల్లి దశరథతో పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా చెన్న కేశవ మాట్లాడుతూ తన విజయానికి కారకులైన తల్లిదండ్రులకు చదువు నేర్పిన పాఠశాల కళాశాల గురువులకు కృతజ్ఞతలు తెలిపాడు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి





ప్రయాణం... జరభద్రం

• మీరు స్పందించండి సారు..!

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని నాయకునితండా వద్ద రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది.మర్యాల నుండి చీకటిమామిడి వెళ్లే దారిలో నాయకుని తండా గ్రామ శివారులో పెద్దగుంత ఏర్పడింది.బొమ్మలరామారం మండలానికి ఈ మార్గం మీదనే నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి.రోడ్డు మధ్య గుంత ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలను మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు వేడుకుంటున్నారు.రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురవుతున్నారు.ఎప్పుడు రద్దీగా ఉండే ఈ దారి, మధ్యలో గుంతను పూడ్చి రాకపోకలు సవ్యంగా సాగేలా చూడాలని అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు వాహనదారులు వాపోతున్నారు.ఇరుకుదారి కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలకు తప్పించేందుకు అవస్థలు తప్పడం లేదు.

మణెమ్మ కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన ఆకుల మణెమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, గ్రామ ప్రధానకార్యదర్శి చాడరాజు, వార్డు సభ్యులు అమృతం బాలరాజు, గౌడమఠం రాజశేఖర్,జగతయ్య, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.



ఐకమత్యమే మహాబలం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ముదిరాజ్‌లంతా కలిసి మెలిసి ఉండాలని, ఐకమత్యమే మహాబలమని భువనగిరి జిల్లా మత్స్యశాఖ మహిళా అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ అన్నారు.ఆదివారం మండలంలోని మంతపురి గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ముదిరాజ్‌స్టిక్కర్స్ వాహనాలకు అతికించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్టికర్‌ను ప్రతి ఒక్కరి వాహనాలపై వేసుకొని వారి కుల గౌరవాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారి ప్రసాదు, సత్తయ్య,మల్లయ్య ,దేవానందం, వెంకటేశ్,చెక్క సూర్యం ,బాలి, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్



మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన అన్నం పెద్ద సిద్ధులు గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతుండగా, కడకంచి థర్మల్ సిద్దు, రోడ్డు ప్రమాదంలో గాయపడగా కర్రె మణికంఠకు గడ్డి చుట్టే మిషన్‌తో ప్రమాదం జరగగా ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ప్రతి ఒకర్ని పరామర్శించారు.ఒక్కో కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,నాయకులు ఊటుకూరు సురేష్, కర్రె అజయ్,ఊటుకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇంటి రిపేరుకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొత్తశేఖర్ ఇండ్ల రిపేర్ కోసం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ రూ.5 వేల ఆర్థికసాయం ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గజరాజులశంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురిచంద్ర,కోశాధికారి లక్ష్మి, కార్యదర్శి మాధవి,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులకు పాల క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో పాల సెంటర్ చైర్మెన్ ఊట్కూరి అండాలు, ఆధ్వర్యంలో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పాడి రైతులకు పాలక్యాన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అండాలు మాట్లాడుతూ చైర్మెన్ పదవి కాలం ముగుస్తున్న ఒక ఏడాది పాటు చైర్మెన్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో పాడి రైతులకు పాల క్యాన్లను పంపిణీ చేస్తున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి పండరి, పాలసంఘం మాజీ చైర్మెన్ నారి వీరస్వామి, ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు వెంకటేశ్వరరాజు, పాలసంఘం డైరెక్టర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆకుల రాఘవులు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన ఆకుల మణెమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబసభ్యులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏదునూరి భాస్కర్, గందమల్ల రవి, పార్టీ నాయకులు చాడ సురేందర్‌రెడ్డి, గడ్డమీది రాజు, మాటూరి నర్సింహులు, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా మంచినీళ్ల పండుగ



• భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఫకీర్‌గూడెం గ్రామంలో మంచినీళ్ల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు.ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,మండల పరిషత్ అధ్యక్షుడు చిమ్ముల సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామాలలో గత ప్రభుత్వం చేయలేని పనిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఇంటింటికి నీళ్ల అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ మేడబోయిన గణేష్‌ముదిరాజ్, ఉపసర్పంచ్ బొబ్బిలి అంజిరెడ్డి, ఎంపీటీసీ లతా నర్సింహ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాపయ్య, వార్డు సభ్యులు, ఆశావర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ మంచినీళ్ల పండుగ మండలంలోని శర్బనాపురం, పటేల్‌గూడెం, కొల్లూరు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ ప్రదర్శించారు.మిషన్‌భగీరథ ట్యాంకుల ముందు ముగ్గులు వేశారు.ట్యాంకును మామిడి ఆకుల తోరణాలతో అలం కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోటగిరి జయమ్మ,పులగం పద్మ యాదిరెడ్డి ,పంచాయతీ కార్యదర్శులు కనకరాజు, మీనా, మల్లేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు



సీత మహేష్, సుమలత,అంగన్వాడీ టీచర్ యాదలక్ష్మిఆశా వర్కర్ సుజాత, గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి

• సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు.ఆదివారం ఆలేరులో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాస్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల కిందట భారీ వర్షాలు కురిసి జిల్లాలో వర్షాల కారణంగా ప్రతి మండలంలో వందలాది ఎకరాల భూముల్లో వరి పంటలు పూర్తిగా ధ్వంసమైనా ఇప్పటివరకు రైతులకు వాటికి సంబంధించిన నష్టపరిహారం ఇవ్వలేదని విమర్శించారు.నష్టపరిహారంకోసం రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ,వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో ఎకరానికి రూ.15000 ఇస్తామని హామీ ఇచ్చిన నేటికి నెరవేరలేదని తెలిపారు.ఇతర జిల్లాలతో పాటుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు రైతులకు నష్టపోయిన పరిహారం ఇవ్వలేదని,నష్టపరిహారంతో పాటు పంటలకు అవసరమయ్యే ఎరువులు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, అయిలి సత్తయ్య, ఆలేరు మండలకార్యదర్శి చౌడబోయిన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని పురపాలక కేంద్రంలో బాలాజీఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న యోగా దినోత్సవ కార్యక్రమాలు సందర్భంగా ఆదివారం భోగిధర్మ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు.యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసంగా ఉండొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ ,వీడం రామనాథం, ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సీతకృష్ణ,కోశాధికారి కొండమడుగుమల్లేష్, సహాయ కోశాధికారి కడివేర చంద్రశేఖర్, కార్యనిర్వాక కార్యదర్శి చిలువేరు బాలనర్సింహ, ప్రచార కార్యదర్శి దోర్నాల రత్నం, సహాయ ప్రచార కార్యదర్శి కొయ్యడ లింగస్వామి,గౌరవ సలహాదారు ఈపూరిముత్యాలు సంగం చంద్రయ్య, ముసునూరి యాదగిరి, కందగట్ల చక్రపాణి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సిరిమల్లె పరమేష్, శాపాక స్కైలాబ్, కొంగరి ప్రకాష్, వీడం విష్ణు, గోశికవిష్ణు కటిక ఐలయ్య పాల్గొన్నారు.

వంగపల్లి సేవలను ముఖ్యమంత్రి గుర్తించాలి



నవతెలంగాణ-భువనగిరి

దళిత, బహుజన నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం వంగపల్లి శ్రీనివాస్ సేవలను, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గుర్తించి,తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ కోరారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో వంగపల్లి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రయాణికులకు కేక్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ లకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.అర్హులైన బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమపథకాలు సక్రమంగా అందించాలన్నారు. వంగపల్లి శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని డప్పు,చెప్పు కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేసి, ప్రజలను జాగృతం చేసిన దళిత నేత వంగపల్లి శ్రీనివాస్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,వడ్డేబోయిన శ్రీధర్, కందుల శ్రీనివాస్, అన్వర్‌పాషా, నువ్వుల రాజు,కట్టా నగేష్, జాని,కుమార్, సత్తయ్య, సోమరాజు, సుమన్, సుధీర్, మురళి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు, మండలకేంద్రంలో ఆదివారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర టీఎస్ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షుడు గ్యాదపాక మల్లేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సంగి స్వామి, ఉప్పలి రాజు,కంతి బాలరాజు, అందె సుధాకర్,కందుల స్వామి,రామచర్ల సిద్ధు, బోడ నరేష్,బోగారం మురళి, ముద్దేపాక కృష్ణ,భూపెల్లి కేశవులు, ఎర్ర బాలరాజు, ఎర్ర సురేష్, ఉప్పలి అమరేందర్, ఉప్పలిచందు, ఉప్పలి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ :ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యాధపాక మల్లేష్ ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సంగిస్వామి, నాయకులు ఉప్పాలి రాజు, కంతి బాలరాజు, అందే సుధాకర్, కందుల స్వామి, రామచెర్ల సిద్ధులు, బోడ నరేష్ ,బోగారం మురళి, భూపెల్లి కేశవులు, కృష్ణ,బాలరాజు, సురేష్, అమరేందర్, చందు,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌డీఏ ఉమ్మడి నల్లగొండ చైర్మెన్ మోతె పిచ్చిరెడ్డి కోరారు.మండలపరిధిలో కనుముకుల గ్రామంలో ఆదివారం గోపాలమిత్ర సెంటర్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాలు భాగంగా కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మోతె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు గోపాలమిత్రలు సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ సంస్థ ద్వారా రైతు ఇంటికి వచ్చి ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం జరుగుతుందన్నారు.పాడిపంట మీద రైతుకు అవగాహన కల్పించారు.ఎన్ఏఐపీ కార్యక్రమం ద్వారా రైతులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేసి నాలుగు విడతల్లో నాణ్యమైన మేలు జాతి దూడలను పుట్టినాయని తెలిపారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా రైతులు ఆవులలో Sexed sorted semon అందుబాటులో ఉన్నదని, దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కృత్రిమ గర్భధారణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోపాలమిత్రలు, సూపర్‌వైజర్లను పిచ్చిరెడ్డి సన్మానించడంతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు.నల్గొండ జిల్లా నుండి జి.యడవెల్లి సెంటర్ గోపాలమిత్రకు సూర్యాపేట జిల్లా నుండి నాంచారయ్య కూచిపూడి గోపాలమిత్ర సెంటర్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాజు, కనుముకుల గోపాలమిత్ర సెంటర్ అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సూపర్వైజర్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నడ్డి బాలరాజుయాదవ్ అనుముల క్లస్టర్ ను కూడా సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ అంజిరెడ్డి, మల్లారెడ్డి,ఉపసర్పంచ్ పాక నర్సింహ, గోపాల్‌మిత్ర సూపర్వైజర్లు సీహెచ్.గిరిబాబు, నడ్డిబాలరాజుయాదవ్, గోపాలమిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, ఎమ్మె కల్యాణ్, మాడిశెట్టి హెమెందర్, ఆలేటి అనిల్, కందుల వినయ్,ఆలేటీ ఉపేందర్, ఎమ్మె రవి, ఆకుల పరుశరాములు, గౌరసిద్ధులు. ఆకుల సత్యనారాయణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన రవాణా వసతులు కల్పించడమే లక్ష్యం

•ఆర్టీసీ నల్లగొండ ఆర్ఎం శ్రీదేవి

నవతెలంగాణ-మోత్కూరు

ప్రజలకు మెరుగైన రవాణా వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ ఎస్.శ్రీదేవి అన్నారు.ఆదివారం మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌ను యాదాద్రి డిపో మేనేజర్ బండారం శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు.ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.బస్టాండ్ ఆవరణలో గాలిదుమారానికి కూలిన చెట్లను తొలగించాలన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.బస్టాండ్‌లో హెూటల్ ను లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ హోటల్ నిర్వహించడం లేదని, టీ, టిఫిన్లు, మంచినీళు పెట్టడం లేదని ప్రశ్నించగా హోటల్ నిర్వహించేలా కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తామన్నారు.బస్టాండ్‌లోకి బస్సులు వచ్చే ప్రదేశంలో ఆర్టీసీ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన హెూటల్ కారణంగా బస్సులు లోనికి రావడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఆ హోటల్‌ను తొలగించేలా కమిషనర్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని గుట్ట డీఎం శ్రీనివాస్ తెలిపారు.వారి వెంట కంట్రోలర్ శ్రీనివాస్ ఉన్నారు.



పాటిమట్ల పాలసంఘం చైర్మెన్‌గా లక్ష్మీనర్సింహారెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామ పాలసంఘంచైర్మెన్‌గా రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయనతో పాటు డైరెక్టర్లుగా బండ వెంకట్ రెడ్డి, జటంగి మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ లక్ష్మీ నర్సింహారెడ్డి విలేకర్లతో మాట్లాడారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, సీఎం కేసీఆర్ పాడి పరిశ్రమను ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.మదర్ డెయిరీ ద్వారా రైతుల పాలకు గిట్టుబాటుధర కల్పిస్తున్నారని తెలిపారు.పాటిమట్ల పాలసంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, తనను ఏకగ్రీవంగా మూడోసారి చైర్మెన్‌గా ఎన్నుకున్నందుకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతె విజయ్‌రెడ్డి, సీతారాంరెడ్డి, బండ నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



శారీరకధృడత్వానికి వ్యాయామం తప్పనిసరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శారీరక ధృఢత్వానికి ప్రతి వ్యక్తికి వ్యాయామం తప్పనిసరి అని బీర్ల ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బీర్ల అయిలయ్య అన్నారు.మండలకేంద్రంలో ఆదివారం మంచినీటి క్యాన్లు,పాడి రైతులకు పాలసేకరణ చేయడానికి స్టెయిన్‌లెస్ స్టీల్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆలేరుకు చెందిన పలువురు మైనారిటీ యువకులు బీర్ల అయిలయ్యను కలిసి తమకు ఈద్గా నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. వ్యాయామశాలకు అవసరమైన జిమ్ పరికరాల కొనుగోలుకు సహకరించాలని కోరారు.అడిగిన వెంటనే స్పందించి ఆధునికజిమ్ పరికరాలు అందిస్తానని హామీ ఇచ్చారు.మైనారిటీ యువత బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ, మండలఅధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వర రాజు, ఎంఎ.ఎజాస్‌లు, మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి మక్బుద్,మాజీ ఎంపీటీసీఎండి జైనుద్దీన్,పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎండి బాబా,యువకులు సాజిద్, పాషా, ఆఫ్రోజ్, ఫిరోజ్, యాసిన్, అల్తాఫ్, ఇశాక్,అబ్దుల్‌రెహమాన్, అకీముద్దీన్,ఎండి ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

నకిలీ విత్తనాలు అమ్మినవారిపై పీడీయాక్టు కింద కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ర్యాకల శ్రీశైలం కోరారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన మండలకమిటీసమావేశం బ్రహ్మాచారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఫర్టిలైజర్ షాపులో రైతులకు అందుబాటులో ఉండేవిధంగా స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను పొందుపర్చాలన్నారు.ఫర్టిలైజర్ షాప్‌లో నకిలీ విత్తనాలు కొనడం వల్ల రైతులకు నష్టాలు జరుగు తున్నాయన్నారు.దుకాణాల్లో ధరల నియంత్రణలేకుండా వాళ్లకు ఇష్టం ఉన్నట్టుగా అమ్ముతున్నారన్నారు.వరి, పత్తి విత్తనాలు ప్యాకెట్స్‌కు సంబంధించిన శాంపిల్స్‌ను సేకరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడమైన కిష్టయ్య, మైలారంలక్ష్మయ్య,ముక్కల పున్నమ్మ, గూదె ఎల్లయ్య, భూక్యా రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి నుంచి పోటీ చేస్తా

● జాతీయ పార్టీ నుంచే పోటీలో ఉంటా ● 22న ఏ పార్టీలో ఎప్పుడు చేరేది ప్రకటిస్తాం ● కాంగ్రెస్‌లో చేరితే ఆర్డీఆర్, కోమటిరెడ్డి మద్దతు కోరతా ● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి



నవతెలంగాణ-మోత్కూరు

రానున్న ఎన్నికల్లో తాను తుంగతుర్తి నుంచి పోటీ చేస్తానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు.ఆదివారం మోత్కూరు వచ్చిన ఆయన విలేకర్లతో చిట్ చాట్ చేశారు.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోనే తన పయనమన్నారు.ఆయనతోనే జాతీయ పార్టీలో చేరతామని, నాలుగైదు రోజుల్లో ఏ పార్టీలో ఎప్పుడు చేరేది ప్రకటిస్తామన్నారు.జాతీయ పార్టీ అంటే కాంగ్రెస్‌లో చేరతారా అని విలేకర్లు ప్రశ్నించగా మీరనుకునే పార్టీలోనే చేరతామన్నారు.తుంగతుర్తి నుంచే ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారని ప్రశ్నించగా తాను తుంగతుర్తి, కంటోన్మెంట్, చేవెళ్ల, స్టేషన్ ఘనపూర్‌స్థానాల్లో ఒక స్థానం నుంచి పోటీ చేయాలనుకోగా తుంగతుర్తి నుంచే గెలుపు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు.దాంతోనే తుంగతుర్తి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గంలో తనకు మంచి పరిచయాలు ఉన్నాయని, ఇక్కడ మా పిడమర్తి వాళ్లే ఎక్కువగా ఉన్నారన్నారు.పార్టీలో చేరే వారందరికీ టికెట్లు ఇవ్వమని, సర్వే ఆధారంగా గెలుపు అవకాశాలు ఉన్నవారికే టికెట్లు ఇస్తామంటున్నారన్నారు.సర్వేలో నాపేరు వస్తేనే టికెట్ అడుగుతానన్నారు.తుంగతుర్తిలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే దామోదర్‌రెడ్డి, ఎంపీ వెంకటరెడ్డి మద్దతు కోరతానన్నారు. కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్ కూడా పోటీలో ఉంటానని చెబుతున్నారు కదా అని ప్రశ్నించగా కాంగ్రెస్‌లో చేరిన తర్వాత టికెట్ అద్దంకికా, నాకా అన్నది తేలుతుందన్నారు.తుంగతుర్తిలో లోకల్, నాన్‌లోకల్ అన్న చర్చ జరుగుతుంది అని అడగ్గా స్థానికుడు, కులం ఏమిటని, తెలంగాణ తెచ్చిన ఉద్యమకారునిగా అవి నాకు వర్తించవన్నారు. తుంగతుర్తి ప్రజలకు మీరు ఏం చెప్పాలనుకుంటున్నారని అడగ్గా కొట్లాటలు, దాడులు ఉండవని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని, ఎవరి పని వారు చేసుకోవాలని, ఒకరి జీవితంలో మరొకరు వేలు పెట్టకుండా ఎవరిబతుకు వారు బతికేలా ప్రశాంత వాతావరణం తీసుకొస్తానన్నారు.సీఎం కేసీఆర్ ఉద్యమకారులను వదిలిపెట్టి తెలంగాణ వద్దన్న వాళ్లను తెచ్చి పెట్టుకున్నారన్నారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఉద్యమకారులకు ఎందుకు పింఛన్ ఇవ్వడం లేదని, సీఎంగా కేసీఆర్ రూ.నాలుగైదు లక్షలు జీతం తీసుకుంటుంటే ఆయనతో పాటు జెండా పట్టినోళ్లు, అరెస్టు అయినోళ్లు ,, జైలుకు పోయినోళ్లు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. శ్రీకాంత్‌చారి తల్లి శంకరమ్మ, తెలంగాణ విఠల్ లాంటి ఉద్యమకారులు ఎటుపోయారని, పిడమర్తి రవి ఎందుకు కేసీఆర్ పక్కన కనిపించడం లేదన్నారు. ఉద్యమంలో అనుకున్నవి కేసీఆర్ చేయకపోవడంతోనే నాలుగేండ్ల కిందే ఆయన్ను వదిలిపెట్టి ప్రజల్లోకి వచ్చామని, కేసీఆర్ ను మార్చాలన్నదే ప్రధాన లక్ష్యమని, ప్రజలు కూడా అదే కోరుకుంటున్నందున పార్టీలో చేరిన తర్వాత కార్యాచరణ, ఉద్యమం మొదలు పెడతామన్నారు.ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడె మహేందర్, ఎర్రబెల్లి కృష్ణ, చిరుమర్తి రాజు, బండి మధు, చుక్క శ్రీకాంత్, తొంట నరేష్, సురేష్, నోముల రమేష్, బందెల రవి తదితరులు ఉన్నారు.

దుస్తులు బ్లాంకెట్లు, పౌష్టికాహారం అందజేత

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపాలిటీ పట్టణంలో నిరాదరణకు గురైన వృద్ధురాలు కల్లెట్ల రాములమ్మకు 'హెల్పింగ్ హాండ్స్ టు నీడీ ' సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ దుస్తులు, బ్లాంకెట్లు, పౌష్టికాహారం అందించి ఆమె నివాసం ఉంటున్న ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్లెట్ల రాములమ్మకు తగిన వసతి, వృద్ధాప్య పెన్షన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు అసనబోయిన వెంకటేష్, భూతరాజు శివ సాయి, రావిరాల కుమార్, రాజేష్ పాల్గొన్నారు.



పత్రికా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-మోత్కూరు

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న పత్రికా స్వేచ్ఛను, ప్రజల గొంతుకొక్కేలా ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వానికి సలహాలు, సూచనలిస్తూ పత్రికలు సద్విమర్శలు చేస్తేనే పాలకులకు మంచి, చెడు తెలుస్తుందని గతంలో పాలకులు భావించేవారన్నారు.నేడు దేశంలో, రాష్ట్రంలో మీడియా ఉనికిని ప్రశ్నార్థకం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆయన వెంట నాయకులు పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

వెల్వర్తికి చెందిన మీసాల నర్సింహ శనివారం జంగారెడ్డిపల్లె సమీపంలోని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందడంతో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఆయన అంత్య క్రియలో పాల్గొని మృతదేహం పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి రూ.75 వేల ఆర్థికసాయం అందజేశారు.బూడిద యాదయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ.20 వేలు, పోలేపెల్లి ప్రభాకర్‌కు రూ.10 వేలు,ఉక్కుర్తి వంశీకి రూ.10 వేల చొప్పన అందచేశారు.పులిగిళ్లలో ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఇండ్ల పైకప్పు రేకులు లేచిపోయిన కుటుంబాలకు పల్లెర్ల భిక్షపతికి రూ25 వేలు, సంగపాక నర్సింహకు రూ.30 వేలు, పల్లెర్ల యాదగిరికి రూ.20 వేలు, పల్లెర్ల సాలయ్యకు రూ.15 వేలు, పల్లెర్ల కృష్ణకు రూ.15 వేలు, పులిగిల్ల మధిర గోలీగూడెంలో చర్చి రేకులు లేచిపోయిన వారికి రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈకార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్,ఎడవెల్లి సత్తమ్మ యాదగిరి, పాశం స్వామి, బుగ్గ వెంకటేశం, ఉక్కుర్తి స్వామీ, గరిసె రవి, కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్, బత్తిని సహదేవ్, మైసోళ్ల యాదగిరి, ప్రవీణ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన నిలిగొండ నరేష్ కుమారుడు సాయిలోకేష్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.12 వేల చెక్కును బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య ఆదివారం లబ్ధిదారునికి అందజేశారు. సాయిలోకేష్ అనారోగ్యానికి గురికాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.12 వేలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ యూసీరెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాదారపు మల్లేశం, ఎన్.వెంకటేష్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలోని గాంధీనగర్ కు చెందిన కూరెళ్ల ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్ పరామర్శించారు.కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం తక్షణ సాయంగా అందజేశారు.కుటుంబసభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు కూరెళ్ల వరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌లోని ఖాళీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లోని ఖాళీలను పరిసర ప్రాంత విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ బి.సోని ఆదివారం తెలిపారు.హాస్టల్‌లో మెరుగైన వసతులు, పౌష్టికాహారం, క్రమశిక్షణ విద్యార్థినులకు కల్పించబడ్డాయన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వెనుకబడిన తరగతుల విద్యార్థినులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు ,9885464185 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన 1980-81వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం వైద్యుల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అప్పుడు విద్య నేర్పిన గురువులు కొంతమంది, తోటి క్లాస్మేట్స్ సతీమణులు కొంతమంది ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో వారి మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం నిర్వహించిన సమ్మేళనం కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ 42 ఏండ్ల కింద తరగతి గది జ్ఞాపకాలను,ఆడిన ఆటలను, పాటలను, అల్లరిపనులను నెమరేసుకున్నారు.ఒకరికి ఒకరు పరిచయాలు చేసుకున్నారు. తమ తమ కుటుంబాల వివరాలను తెలుపుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను, వారు చేసిన విద్యా బోధనలను కొనియాడారు.42 ఏండ్ల తర్వాత క్లాస్మేట్స్ అందరూ ఒకేచోట కలవడానికి కారకుడైన వైద్యుల కృష్ణమూర్తిని అభినందిస్తూ శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోనూరు రాంరెడ్డి, ముంతాజ్ అలీఖాన్, శికిలమెట్ల వెంకటేశం, గట్టు రమేష్, తుమ్మల జలంధర్‌రెడ్డి, జక్కిడి రాంరెడ్డి, కె యాదయ్య, బుచ్చిరెడ్డి, అరుణ, ఉష, సబిత, భవాని, పల్లె గోపాల్‌రెడ్డి, ఐటికాల వెంకటేశం, మారయ్య, లక్ష్మణ్ రావు, చొల్లేటి వెంకటాచారి, పురుషోత్తం, జావిద్, జక్కిడి గోపాల్‌రెడ్డి తదితర పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 23 ఏండ్ల తర్వాత నిర్వహించుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి గురువులు మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పూర్వ విద్యార్థుల్లో మానవీయ విలువలు, సామాజిక బాధ్యతలు, సోదరభావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో గురువులు కొండయ్య సారు, భూషపాకరాములు, గవ్వల రాములు, భూషపాక ఉషారాణి, పచ్చిపాల మల్లయ్య పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ విజయ విహార్ సమావేశ మందిరంలో సిద్ధార్థ విద్యానికేతన్ పెద్దవూర 2001-2002 లోపదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు వడ్డపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఆకలంకం శ్రీనివాసచారి, కర్నా సైదిరెడ్డి, సలికంటి వెంకటయ్య, దేవేందర్, అశోక్, నాగేశ్వరరావులను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వివిధ హోదాలలో పలువురికి ఉద్యోగాలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగిన ఆనాటి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన వారిలో పాతనపైన గోపి, శోభ, లక్ష్మయ్య, ప్రకాష్, సతీష్ బూర శ్రీను సంతోష్ , వనజ, సుభాషిని ,వెంకన్న సరస్వతి సుదీర్, కంసాని తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన బంజారా విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

జాతీయ స్థాయిలో జరిగిన నీట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన బంజారా విద్యార్థులను బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ ఆదివారం అభినందించారు. నీట్‌లో ఎస్టీ కేటగిరిలో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన దీరావత్ తనూజ్, మూడవ ర్యాంక్ సాధించిన కేతవత్ నితిన్ నాయక్, నీట్ లో జాతీయ స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిన లావుడి మధు బాలాజీలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సంఘం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి నాయక్, భీమ్లా నాయక్, మక్త నాయక్, జాన్సీ, శ్రీను తదితరులు ఉన్నారు.

జేఈఈలో 515 ర్యాంక్ సాధించిన కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన యెరెడ్ల చంద్రారెడ్డి, మమతల కుమారుడు కౌశిక్‌రెడ్డి ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2023 పరీక్ష ఫలితాలలో 515 ర్యాంకు సాధించాడు. కౌశిక్‌రెడ్డి వనస్థలిపురంలోని నారాయణ కాలేజీలో ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కౌశిక్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

20 నుండి పాఠశాల తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈనెల 20 నుండి 2023-24 విద్యా సంవత్సరానికిగాను తరగతుల ప్రారంభమవుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శివస్వరూప రాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఈ నెల 20 నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తరగతులకు హాజరుకావాలని సూచించారు.

మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

తిరుమలగిరిలో ఈనెల 24న జరిగే మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ కోరారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తిరుమలగిరిలో జరిగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మంత్రి కేటీఆర్ వస్తున్నారని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.